

నర్సాపూర్‌లో మంత్రి కేటీఆర్ ప్రసంగాన్ని భవనాలపై నుంచి ఆసక్తిగా వింటున్న ప్రజలు, నాయకులు



నర్సాపూర్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

## నర్సాపూర్‌ను రాజన్న సిరిసిల్ల నుంచి

# చార్మినార్ జోన్‌లో కలుపుతా..



జై కేసీఆర్, జై కేటీఆర్ అంటూ నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు



నర్సాపూర్‌లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న నియోజకవర్గంలోని బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు.

**బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి** రాగానే నర్సాపూర్ నియోజకవర్గంలో ఐటీహబ్, పరిశ్రమలను స్థాపిస్తామని, నర్సాపూర్ ప్రాంతాన్ని రాజన్న సిరిసిల్ల జోన్ నుంచి చార్మినార్ జోన్‌కు మారుస్తామని ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు హామీ ఇచ్చారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్‌షోకు మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి కేటీఆర్ ప్రసంగాన్ని వినడానికి నర్సాపూర్ నియోజకవర్గంలోని 8 మండలాల ప్రజలు భారీగా తరలివచ్చారు. కేటీఆర్ మాటలను శ్రద్ధగా విన్నారు.

- నర్సాపూర్/శివ్వంపేట, నవంబర్ 26



బస్సు పైకి ఎక్కి కేటీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా వింటున్న స్థానిక ప్రజలు, ప్రయాణికులు



నర్సాపూర్ రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్





జై కేసీఆర్, జై బీఆర్ఎస్, జైజై కేటీఆర్ అంటూ రోడ్‌షోకు తరలివస్తున్న నియోజకవర్గంలోని బీఆర్ఎస్‌శ్రేణులు, ప్రజలు.



కేటీఆర్‌ఎస్‌కు స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ శ్రేణులు